క్లుప్తంగా

డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనరసయ్య

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనరసయ్య, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి బాయి మాట్లాడుతూ పౌష్టికమైన ఆహారం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, దీని వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలను పరిశీలించారు.

అన్ని వార్డులను అభివృద్ధి చేస్తాం



మున్సిపల్ చైర్‌పర్సన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియమారూఫ్, కో ఆప్షన్ సభ్యులు రషీద్ అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో బుధవారం నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అన్ని వార్డుల్లో డ్రైనేజీ, కాల్వలు, మంచినీటి సమస్య, విద్యుద్దీపాలు తదితర సౌకర్యాలు కల్పించి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్, కౌన్సిలర్లు మోతుల్లా, రాజగోపాల్, పార్వతి, రెహమాన్, రంగస్వామి, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలి



క్రీడాకారులతో ఖోఖో అసోసియేషన్ సభ్యులు

ఆత్మకూరు: క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి రాణించాలని జిల్లా ఖోఖో అసోసియేషన్ చైర్మన్ నాగిరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం జిల్లా ఖోఖో క్రీడాకారులకు క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో మెరుగైన ఆటను ప్రదర్శించి మంచి క్రీడాకారుడిగా గుర్తింపు పొందాలన్నారు. చిత్తూరు జిల్లా యాదిమర్రిలో ఈ నెల 20 నుంచి జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో గెలుపొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అయాబ్ అహ్మద్, పీడీలు ప్రభాకర్, శంకర్, పుల్లయ్య, సుదర్శన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ ఐక్యంగా ఉండాలి



ఇరుగ్రామాల ప్రజలతో విచారణ చేస్తున్న తహసీల్దార్, ఎస్‌ఐ

కొత్తపల్లి: గ్రామాల్లోని ప్రజలందరూ కలసిమెలసి ఉండాలని తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ సూచించారు. బుధవారం మండలంలోని బట్టువారిపల్లె, సింగరాజుపల్లె గ్రామాల పొలిమేర సమస్యపై ఎస్‌ఐ హుస్సేన్‌బాషాతో కలసి విచారణ చేపట్టారు. వారు మాట్లాడుతూ గ్రామాల ప్రజలు అందరూ అన్నదమ్ములవలే కలిసిమెలసి ఉండాలని, ఎటువంటి సమస్యలు సృష్టించుకోకూడదన్నారు. సింగరాజుపల్లె గ్రామ పశువులు, బట్టువారిపల్లె గ్రామ పొలిమేరలోకి వచ్చి మేత మేస్తుండడంతో పొలాలు దెబ్బంతింటున్నాయని గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ సమస్యపై విచారణ చేశామని రైతులు, గ్రామాల పెద్దలతో చర్చించి సమస్యను పరిష్కారం చూపిస్తామని తహసీల్దార్ చెప్పారు.

రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

మహానంది: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. బండిఆత్మకూరు మండలం సంతజూటూరులో బుధవారం భూముల రీ సర్వే పనులను పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ సమయంలో సంబంధిత రైతులకు తప్పనిసరిగా సమాచారం అందించాలన్నారు. రైతుల సందేహాలు నివృత్తి చేసి సర్వేను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, సర్వేయర్లు ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

పైసా ఖర్చులేకుండా కార్పొరేట్ వైద్యం

- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు
- ఉచితంగా మందులు, కళ్లద్దాల పంపిణీ
- అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్



80బన్నూరు వైద్య శిబిరంలో ఓపీ కోసం బారులు తీరిన ప్రజలు

జూపాడుబంగ్లా: పైసా ఖర్చులేకుండా ప్రతి పేదవారందరికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ సువర్ణమ్మ, సర్పంచులు శ్యామలమ్మ, పల్లెనిర్మలమ్మ, జేసీఎస్ నాయకుడు నాగార్జునరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని 80బన్నూరు గ్రామంలో సర్పంచ్ శ్యామలమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ టీడీపీ పాలనలో చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాల్లేవన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రజలకు విద్య, వైద్యం, తాగునీరు, పక్కాగృహాలను మంజూరు చేసి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. గ్రామాల్లో వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటుచేసి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఇంటివద్దకే వైద్యులు వచ్చి వైద్యం అందించేలా చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అనంతరం వృద్ధులకు కంటిఅద్దాలు పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ యశస్విని, డాక్టర్ శారద, డాక్టర్ సభా, డాక్టర్ మధునాయక్, డాక్టర్ గంగాధర్ 650మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 20 మందిని మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్‌చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రెటరీ తిరుమలేశ్వరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, మద్దిలేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత

నందికొట్కూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత ఉంటుందని పీహెచ్‌సీ వైద్యుడు సుబ్రమణ్యం తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఉచితంగా 7 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంపీడీవో శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

మిడుతూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని ఎంపీడీఓ జీఎస్‌ఎస్‌రెడ్డి, తహసీల్దార్ ప్రకాష్ బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అలగనూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేని, రోళ్లపాడు ఉపసర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి, డాక్టర్లు మద్దిలేటి, రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

కొట్టాలచెర్వులో ఆరోగ్య సురక్ష

ఆత్మకూరు: మండలంలోని కొట్టాలచెర్వు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ మోహన్‌కుమార్, ఎంపీటీసీ రాజ్యలక్ష్మి, సర్పంచ్ నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి, కొట్టాలచెర్వు పీహెచ్‌సీ వైద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 14 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభించిందని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బందెలమాబు ,రమణ, డాక్టర్ ప్రసన్నకుమార్; వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



80బన్నూరులో వృద్ధుడికి కళ్లజోడు అందజేస్తున్న ఎంపీపీ, సర్పంచులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



బ్రాహ్మణకొట్కూరులో ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సుబ్రహ్మణ్యం



అలగనూరులో ఈసీజీ తీస్తున్న వైద్య బృందం



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేస్తున్న దృశ్యం

28, 29 తేదీల్లో శ్రీశైలం ప్రాజెక్ట్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవం



వజ్రోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన పూర్వ విద్యార్థుల సంఘం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): శ్రీశైలం ప్రాజెక్ట్ ఉన్నత పాఠశాల, ప్రాజెక్ట్ హాస్పిటల్ ప్రారంభించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 28, 29 తేదీలలో వజ్రోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం జాయింట్ సెక్రటరీ పీవీ మల్లికార్జున రావు తెలిపారు. బుధవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శ్రీశైలం ప్రాజెక్టు హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలలో శ్రీశైలం ప్రాజెక్ట్‌లో గతంలో పనిచేసి పదవీవిరమణ పొందిన వారిని సత్కరిస్తామన్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ప్రకటనను ఆహ్వానంగా భావించి వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం వజ్రోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మహానంది: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి అన్నారు. మహానందీశ్వరస్వామి దర్శనార్థం బుధవారం ఆయన మహానందికి వచ్చారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. పూజల అనంతరం ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆయనకు స్వామి,అమ్మవారి ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ప్రభుత్వానికి రెండు కళ్లు

- పేద వారికి సాయం చేయడంలో ముందుండాలి
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- నెహ్రూనగర్‌లో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం



మహిళలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పగిడ్యాల: ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థలు ప్రభుత్వానికి రెండు కళ్లని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం మండలంలోని నెహ్రూనగర్–2 సచివాలయం పరిధిలో రెండవ రోజున గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ శాతం ప్రజలు మట్టి మిద్దెల స్థానంలో ఇళ్లు నిర్మించుకుంటామని, ఇళ్లు మంజూరు చేయించాలని కోరగా.. వలంటీర్లపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని క్షేత్రస్థాయిలోని వలంటీర్లు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న ప్రతి అధికారి పేద ప్రజలకు సాయం చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో తన భర్త చనిపోయాడని, నలుగురు పిల్లల ఆలనాపాలన కష్టమైందని ప్రభుత్వం నుంచి సాయమందించి ఆదుకోవాలని బాధితురాలు మల్లేశ్వరి ఎమ్మెల్యేను వేడుకుంది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధికి రెఫర్ చేస్తామని, బాధిత కుటుంబం వివరాలు సేకరించాలని పీఏ ప్రభాకర్‌ను ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలను కుశల ప్రశ్నలు అడిగి వారు చెప్పిన సమాధానాలతో సంతృప్తి చెందారు నియోజకవర్గ మొదటి ఓటరైన నరసింహరావు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతీ, ఎంఈఓ సుభాన్, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమాదేవి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సగినేల రమణ, నాయకులు సాయివిజయ, శ్రీనివాసగౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, రాజు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మెప్పించేలా పనిచేయాలి



కడమలకాల్వలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- కడమలకాల్వలో నూతన భవనాల ప్రారంభం
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం సందర్శన

మహానంది: రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో అధికారులు ప్రజలను మరింత మెప్పించేలా పనిచేయాలని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలం కడమలకాల్వలో బుధవారం నూతనంగా నిర్మించిన రైతు భరోసా, సచివాలయం భవనాలను నియోజకవర్గ సీనియర్ నేత శిల్పా భువనేశ్వరరెడ్డితో కలిసి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, సర్పంచులు పల్లె నాగమణి, మేరీ పుష్పాంజలి వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక శివనంది ఆలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేసే ఏకైక నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. తప్పులు చేసినందుకే చంద్రబాబు జైలులో ఉన్నాడని, ధర్నాలు, నిరసనలు తెలిపితే సానుభూతి వస్తుందా అంటూ మండిపడ్డారు.

డ్రమ్ములు కొట్టడానికి వెళ్తే పార్టీ కండువాలు కప్పుతున్నారు

కార్యక్రమాలకు జీవనోపాధి కోసం డ్రమ్ములు కొట్టడానికి పోతే టీడీపీ కండువాలు కప్పుతున్నారని, ఇద్దరు పార్టీలో చేరితే రెండొందల మంది అంటూ అబద్ధపు ప్రచారాలు చేయడం టీడీపీకే చెల్లుతుందన్నారు. సురక్ష క్యాంపులో 774 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ వాసుదేవగుప్త తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, జేసీఎస్ ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, వెంగళరెడ్డిపేట, కడమలకాల్వ సర్పంచు పల్లె నాగమణి, మేరీ పుష్పాంజలి, ఏపీ గొర్రెల పెంపకందారుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ కాకనూరు సుబ్బయ్యయాదవ్, ఎంపీటీసీ రామయ్య, పార్టీ ముఖ్య నాయకులు పల్లె సోమశేఖర్‌రెడ్డి, పల్లె ఆదిలక్ష్మిరెడ్డి, దక్షేశ్వర్‌రెడ్డి, పల్లె మహేంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, బాలీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ లాలం రమేష్

వెలుగోడు: బోయరేవుల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపీపీ లాలం రమేష్ ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏఏ ప్రాంతాలలో నీటి సమస్య ఉందని గ్రామాల వారీగా తెలుసుకున్నారు. వెలుగోడు పట్టణంలోని కొమ్ముపాలెంలో డ్రైనేజీ సమస్య ఉందని సభ్యులు ఎంపీపీ దష్టికి తీసుకెళ్లారు. ఏఏ ప్రాంతాలలో ఇబ్బందులు ఉన్నాయో గుర్తించి తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ అధికారులకు సూచించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చైతన్యవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చొరవతో పట్టణంలో రూ.6.10 కోట్లతో సీహెచ్‌సీని నిర్మించి, అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో షేక్ అమానుల్లా, జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



జమ్మిచెట్టు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, ఎస్‌ఐ

నందికొట్కూరు: దసరా ఉత్సవాలకు పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మేరకు బుధవారం పట్టణ సమీపంలోని ఆత్మకూరు రోడ్డుకు జమ్మిచెట్టు (శమీ వృక్షం) వద్ద ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఎస్‌ఐ ఎన్వీ రమణ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దసరా పండుగ రోజు భక్తులు పెద్ద సంఖ్యలో జమ్మికి తరలివస్తారన్నారు. కర్నూలు–గుంటూరు ప్రధాన రహదారి కావడంతో భక్తులకు, వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో శాప్ జిల్లా కో ఆర్డినేటర్ రవికుమార్, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్, విజ్జి, సుబ్బారాయుడు, శివప్రసాద్, ఎల్లారెడ్డి, అచ్చెన్న, నాగరాజు, ఆర్ట్ శ్రీను, రజినికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

పగిడ్యాల: కొంత కాలంగా మూర్ఛ వ్యాధి(ఫిట్స్)తో బాధపడుతున్న ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం నెహ్రూనగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొడుగు వెంకటస్వామి(59) రెక్కల కష్టంతోనే జీవనం సాగించేవాడు. ఇతనికి భార్య లలితమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. బీపీ లెవెల్స్ తగ్గి తరచూ మూర్ఛతో ఎక్కడపడితే అక్కడా పడిపోయి యాతనకు గురయ్యేవాడు. ఈ బాధలను భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసు కుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుమా రుడు హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసిన ఎస్‌ఐ నాగార్జున మృతదేహాన్ని నందికొట్కూరు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న ఎఫ్‌డీపీటీ బీఎస్‌ఎస్ మూర్తి

మహానంది: వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అటవీశాఖ ప్రాజెక్ట్, ఫీల్డ్ డైరెక్టర్ బీఎస్‌ఎస్ మూర్తి తెలిపారు. మహానందిలో అటవీ పర్యావరణ కేంద్రంలో కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల అటవీశాఖ డీఎఫ్‌ఓలు, ఎఫ్‌ఆర్‌ఓలు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పులులతో పాటు అరుదైన వన్యప్రాణులు ఉన్నాయన్నారు. వాటిని సంరక్షించేందుకు అటవీశాఖ అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. హైటికాస్ సంస్థ ఆధ్వర్యంలో అటవీ అధికారులకు వన్యప్రాణుల గుర్తింపు కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ వినీత్‌కుమార్, టైగర్ కన్జర్వేషన్ సొసైటీ ప్రతినిధి డి.శ్రీధర్, ఆత్మకూరు, మార్కాపురం డీఎఫ్‌ఓలు అలెన్ చాంగ్ టెరాన్, విఘ్నేశ్‌అప్పావ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారామాపురంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

మహానంది: మండలంలోని సీతారామాపురం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివనాగజ్యోతి తెలిపారు. బుధవారం ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి నిపుణులైన వైద్యులు వస్తారని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పాత ముచ్చుమర్రిలో..

పగిడ్యాల: మండల పరిధిలోని పాత ముచ్చుమర్రి గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ బుధవారం తెలిపారు. జిల్లా నుంచి నిపుణులైన డాక్టర్లు వస్తున్నందున గ్రామంలోని ప్రజలు ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొనాలని కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

కొత్తపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఏపీడీ అన్వరా బేగం బుధవారం విచారణ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి.రామలక్ష్మి అవినీతికి పాల్పడినట్లు గ్రామప్రజలు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, జిల్లా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పీడీ రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారన్నారు. గ్రామంలోలేని వారిపేర్లు, ఇతర శాఖలలో విధులు నిర్వహిస్తున్న వారు పనిచేసినట్లు మస్టర్లు వేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ మేరి ఆధ్వర్యంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌పై విచారణ చేపట్టామని చెప్పారు. విచారణ అనంతరం నివేదికలను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, ఏపీఓ రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

అమ్మా.. దీవించమ్మా

మహానంది: ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది, ఓంకారం గ్రామాల్లో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మహానందిలో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు. శ్రీ కామేశ్వరీదేవి అమ్మవారికి సహస్రదీపాలంకరణ పూజలు ఘనంగా జరిగాయి. రాత్రి అమ్మవారిని కూష్మాండదుర్గగా అలంకరించారు. ఓంకారం పుణ్యక్షేత్రంలో ఈఓ నాగప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ గంగా, ఉమా సమేత ఓంకారసిద్ధేశ్వర స్వామి వార్లకు రుద్రాభిషేకం, అమ్మవారికి శ్రీ గాయత్రీదేవి అలంకార పూజలు జరిగాయి. కాకనూరు శారదాపీఠంలో పీఠాధిపతి శివయోగీంద్ర సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారిని మహాలక్ష్మి అలంకారంలో పూజించారు. ఏ కోడూరు చెన్నకేశవస్వామి, మహానంది మండలం బుక్కాపురం, బొల్లవరం గ్రామాల్లో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

శ్రీశైలంప్రాజెక్ట్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం వాసవీ మాత ధనలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెలుగోడు: వేల్పనూరు గ్రామంలో వెలసిన అంకాల పరమేశ్వరి అమ్మవారు బుధవారం కుష్మాండ దుర్గా అలంకారంలో దర్శనమిచ్చారు. వెలుగోడు పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని గాయత్రీదేవి రూపంలో అలంకరించారు.

శ్రీశైలం: క్షేత్రపరిధిలోని వాసవి నిత్యాన్నదాన సత్రంలో వాసవీమాతను అన్నపూర్ణాదేవిగా అలంకరించి విశేషపూజలను నిర్వహించారు.



శ్రీశైలంలో అన్నపూర్ణా దేవిగా వాసవీమాత



కొలనుభారతిలో శ్రీలలితాదేవిగా..

ఆత్మకూరు: పట్టణంలో వెలసిన అమ్మవారు కన్యకా పరమేశ్వరి మాత బుధవారం శ్రీలలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి అమ్మవారిని శ్రీలలితాదేవిగా అలంకరించారు. చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారు శ్రీగజలక్ష్మీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీఅంబాభవాని, వేంకటేశ్వరస్వామి, సాయిబాబ, అన్ని శివాలయాలతో పాటూ సుంకులమ్మ , జంబులపరమేశ్వరదేవాలయాల్లో కూడా అమ్మవారు వివిధరూపాల్లో దర్శనమిచ్చారు.

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడు శ్రీవీరభద్రస్వామి ఆలయంలో దుర్గాదేవి అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవిరిగా భక్తులకు దర్శనమిచ్చారు.

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని కొణిదేల గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో భ్రమరాంబాదేవీ అమ్మవారు నాలుగవ రోజు కూష్మాండదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

నందికొట్కూరు: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో భక్తులందరికీ శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో బుధవారం అమ్మవారు దర్శనమిచ్చారు. పాములపాడు మండల కేంద్రంలో శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



మహానందిలో సహస్రదీపాలంకరణ సేవ



శ్రీశైలం ప్రాజెక్టులో నిత్య పూజల్లో భక్తులు

శ్రీలలితాదేవి అలంకారంలో కొలనుభారతిదేవి

కొత్తపల్లి: కొలనుభారతి దేవి క్షేత్రంలోని సరస్వతి అమ్మవారు శ్రీలలితాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు చిన్నారులలకు ఆలయ ప్రాంగణంలో అక్షరాభ్యాసాలు చేయించుకున్నారు. అదేవిధంగా సంగమేశ్వరంలోని ఎగువ పుష్కరఘాట్ వద్ద ఉమామహేశ్వరాలయంలో లలితాదేవి అమ్మవారు కూష్మాండ దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శమిచ్చారు. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మిడుతూరు: స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయం, చౌడేశ్వరీ దేవీ ఆలయంలో అమ్మవార్లు బుధవారం సంతానలక్ష్మి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.